

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

ఆదివారం 20 - 04 - 2025

4 పేజీలు




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి

# దారి చూపే దార్శనికుడు చంద్రబాబు నాయుడు

- సీఎం చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్
- నవ్యాంధ్ర రూప శిల్పి నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్న మంత్రి దుర్గేష్



విజయవాడ ఏప్రిల్ 19 మనం బ్యూరో సీఎం చంద్రబాబు నాయుడి45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నేడు(ఏప్రిల్ 20) సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ రికార్డే అని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.అవి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు. పెట్టిస్తూనే ఉన్నారు అని పేర్కొన్నారు. సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలన్నది చంద్రబాబునాయుడు తరచూ చెప్పే మాట.. చెప్పడమే కాదు దాన్ని ఆయన ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అపార పరిపాలనా అనుభవం, దార్శనికత ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు.. అది ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారని గుర్తుచేశారు..కీ. శే. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబితే వారిలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభా పాటవాల్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు సినిమాటోగ్రఫీకి మంత్రిగా పని చేస్తే అదే శాఖకు తాను ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషంగా ఉందన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత చేపట్టడం, తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం వంటి కీలక బాధ్యతలనుమరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## ఈ-పాస్ పరికరం ద్వారా చెక్ పోస్టు వద్ద డిజిటల్ వసూళ్ళు

**జిల్లాలో పైలట్ గా ఆరు వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు చెందిన 12 చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు కు చర్యలు**

**ప్రజా ప్రతినిధులు సమక్షంలో డిజిటల్ సేవలు ప్రారంభించేందుకు కార్యాచరణ**

**కలెక్టర్ పి ప్రశాంతి**



రాజమండ్రి ఏప్రిల్ 19 మనం ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పన్నుల వసూళ్ల ను (ఆశీలు) ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో చేపట్టేందుకు పైలట్ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఎస్ బి ఐ సేల్స్ ఎక్జిక్యూటివ్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వ్యవసాయ మార్కె ట్ కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించే చెక్ పోస్ట్ వద్ద "ఈ పోస్ " యంత్రాలను ఏర్పాటు చేసి ఆశీలు వసూళ్లు పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం అన్ని చెక్ పోస్ట్ ల వద్ద తగిన సంఖ్యలో ఆయా ఈ పోస్ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 ఏ ఎమ్ సీ చెక్ పోస్టు వద్ద సెస్ వసూళ్లను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పేమెంట్ ప్రక్రియను చేపట్టి ఒకే సారి ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలోనే ఈ తరహాలో తొలిసారిగా మన జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రప్రథమం గా ప్రారంభించుకునీ, వీటి ఫలితాలు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఆర్థిక పరమైన లావాదేవీల్లో అక్రమాలకు అవకాశం లేకుండా ఈమేరకు ప్రతిపాదన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. డిజిటల్ నగదు చెల్లింపు లని నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని, అందువల్ల టోల్ గేట్ వద్ద ఆర్థిక అక్రమాలకి చెక్ పెట్టడం సాధ్యం అవుతుందని తెలిపారు. తీసుకుని వెళుతున్న సరుకు, వాటి వివరాలు అనుగుణంగా ఆశీలు విధించి, వాటిని డేటా ఎంట్రీ చేయడం ద్వారా ఈ పోస్ పరికరానికి డిజిటల్ స్లిప్ వొచ్చేలా సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.

### అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని

బిక్కవోలు చెక్ పోస్ట్ వద్ద , రాజమండ్రి పరిధిలోని కాతేరు , కొవ్వూరు ఏ ఏం సి పరిధిలోని కొవ్వూరు , సీతంపేట చెక్ పోస్ట్ లు, గోపాలపురం ఏ ఎమ్ సి పరిధిలోని యర్నగూడెం , గోపాలపురం , నల్లజర్ల చెక్ పోస్ట్ లు, నిడదవోలు ఏ ఏం సి పరిధిలోని పెరవలి , నిడదవోలు చెక్ పోస్ట్ లు వద్ద, రాజానగరం ఎ.ఎమ్.సి కి చెందిన రాజానగరం , సీతానగరం , కోరుకొండ చెక్ పోస్ట్ ల వద్ద ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రైతులు పండించిన పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేటప్పుడు, సరుకు రవాణా ఆధారంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆర్థిక వ్యవస్థకు గాడిలో పెట్టేందుకు డిజిటల్ సేవలు విధానం లో చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. రానున్న మూడు నాలుగు రోజుల్లో ఈ సేవలు అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడి మార్కెటింగ్, ఎం. సునీల్ వినయ్, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్, ఎస్బిఐ జోనల్ సేల్స్ మేనేజర్ ఎన్.రాజేశ్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా స్వచ్ఛాంధ్ర



ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

2047 నాటికి దేశం వికసిత్ భారత్ గా, రాష్ట్రం స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా రూపాంతరం చెందాలని పిలుపు

ప్రజలతో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధన ప్రతిజ్ఞ చేయించిన మంత్రి కందుల దుర్గేష్

ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్







నిడదవోలు ఏప్రిల్ 19 మనం న్యూస్ స్వాతంత్ర్యం వచ్చి 2047నాటికి 100 ఏళ్లు కాబోతున్న సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో దేశం వికసిత్ భారత్ కావాలని, రాష్ట్రం స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా మారాలని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.శనివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలుచేస్తూ మరోవైపు పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ఆంధ్రప్రదేశ్ ను కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఈ క్రమంలో ఈ- వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే లెడ్ వంటి రసాయనాలు ద్వారా ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో ఈ-వ్యర్థాల పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందని, తద్వారా ఈ-వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ-వ్యర్థాలపై ప్రజలకు అర్థవంతమైన భాషలో ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా చెప్పి ఈ సందర్భంగా ప్రజలతో మంత్రి దుర్గేష్ స్వచ్ఛాంధ్ర సాధన ప్రతిజ్ఞ చేయించారు. ఈ- వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలో పాడైన టీవీ,ఫ్యాన్ లు, మిక్సీ, గ్రైండర్ లు తదితర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇంట్లో ఉంచుకోవడం ద్వారా లేదా విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వల్ల వాయుకాలుష్యం పెరుగుతుందని, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశముందని అన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత సమస్యను అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. లేదనుకుంటే దానికి వెలకట్టైనా అందజేయవచ్చన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించే ప్రతి ఒక్కరూ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు విషయాలను గుర్తుంచుకోవాలని వివరించారు. . మొదటి అంశంగా ప్రజలంతా అవసరమైన మేరకే ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించాలని సూచించారు. రెండో అంశంగా ఏదైనా వస్తువు పాడైతే కొత్తది కొనకుండా ఉన్నదానిని వినియోగంలోకి తెచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. మూడో అంశంగా వస్తువు పూర్తిగా పనిచేయకపోతే రీసైకిల్ చేయాలన్న అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలందరూ తమ పరిధిలోని మున్సిపల్, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఈ-వేస్ట్ సేకరణ కియోస్క్ లకు అందజేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రజలు ప్రతి ఒక్కరికి తెలిపి స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రత్యేకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**కార్యక్రమంలో రాష్ట్ర ఫౌల్ట్రీ ఫెడరేషన్ అధ్య క్షులు కోమట్లపల్లి వెంకట సుబ్బారావు,**

ఇంచార్జ్ ఎంపీడీవో కె ఆంజనేయ శర్మ,తహసిల్దార్ పి. ఎన్.డి వి. ప్రసాద్ సర్పంచ్ చీపుళ్ళ కుమారి, ఉప సర్పంచ్ ఈర్పిన సత్య నారా యణ, నీటి సంఘం అధ్యక్షులు కోమట్లపల్లి వీర్రాజు, కాల్ధరి ఎం పీ టీసీ చెట్టే నవీన్, నాయకులు వి. బాలాజీ, బాలాజీ, తూము శేఖర్, మద్దిపాటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్

## 95523 00009 పై అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన కల్పించండి



**ప్రజలకి మరింత చేరువగా చేస్తూ వాట్సాప్ గవర్నెన్స్**

**మంత్రి కందుల దుర్గేష్, కలెక్టరు పి ప్రశాంతి , ఎమ్మెల్యే గోరంట్ల**

రాజమండ్రి ఏప్రిల్ 19 మనం బ్యూరోరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా ప్రజలకు చేరవేసే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 నెంబర్ ను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.స్థానిక వైటీసి ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో వాట్సల్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింతగా చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ "95523 00009" నెంబర్ ద్వారా తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరి సెల్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 ను తప్పనిసరిగా ఫీడ్ చేసుకుని మాత్రమే ఇళ్ళకి వెళ్లాలని కోరారు. ప్రభుత్వం అందచేస్తున్న అన్ని రకాల సేవలు మీ సెల్ ఫోన్ల ద్వారా పొందవచ్చు అని తెలిపారు. గతంలో పౌర సేవలు బర్త్, కుల, నివాస తదితర అంశాలకి చెందిన ధ్రువపత్రాల కోసం ఈ సేవా కేంద్రాలకు , సచివాలయా లకు వెళ్లవలసి వొచ్చేదన్నారు. ఇప్పుడు ఆ సేవాలు అన్ని కూడా మీ చేతిలో ఉన్న సెల్ ఫోన్ ద్వారా సేవలు అందించడం జరుగుతోందని వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా వాట్సాప్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై

## ప్రమాద నివారణకు తగిన భద్రతచర్యలు చేపట్టండి

**నేషనల్ హైవే అధికారులను కోరిన జగ్గయ్యపేట సి ఐ పి వెంకటేశ్వర్లు**



జగ్గయ్యపేట ఏప్రిల్ 19 మనం న్యూస్జాతీయ రహదారిపై కీలక ప్రాంతాల్లో ప్రమాద నివారణకు భద్రతా చర్యలను చేపట్టాలని నేషనల్ హైవే అధికారులను జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు కోరారు. సి ఐ పి వెంకటేశ్వర్లు జాతీయ రహదారు ల అధికారులకు అందించిన వినతి పత్రంలో తోట చర్ల నుంచి గరికపాడు చెక్పోస్ట్ వరకు మొత్తం 7 కీలక ప్రాంతాలలో సుమారు 28 కిలోమీటర్ల పరిధిలో చేపట్టవలసిన భద్రతా చర్యలను వివరించారు. జాతీయ రహదారిపై తోట చర్ల కొనకంచి నవాబుపేట జి భీమవరం వెంకటసాయి ఫుడ్ ప్లాజా షేర్ మహమ్మద్ పేట బలుసుపాడు మరియు గరికపాడు చెక్పోస్టుల వద్ద తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని తదితర భద్రత ఏర్పాట్లను దృశ్యమానతను గణనయంగా పెంచాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు. దీనిపై స్పందించిన నేషనల్ హైవే అధికారులు రెండు నెలలలో భద్రతా చర్యలను చేపడతామని హామీ ఇచ్చినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మనం

ఆదివారం 20 - 04 - 2025


# ఎన్టీఆర్ జిల్లా, మైలవరం
# “మానవాళి రక్షణకు క్రీస్తు బలియాగం”


- భక్తి శ్రద్దలతో గుడిఫ్రైడే”
- ప్రజల పాప పరిహారార్థం క్రీస్తు మరణం
- క్రీస్తు మరణం ఈ లోకానికి శుభదినం: కె.అనీల్ ఫ్రాన్సిస్



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్:సర్వ మానవాళి రక్షణ కోసం, మహా పరిశుద్ధుడైన యేసుక్రీస్తు ఎటువంటి తప్పు చెయ్యకుండానే నిందారోపణలతో సిలువ మరణం పొందారని మైలవరం విచారణ గురువు కె.అనీల్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. వందలాదిగా క్రైస్తవులు శిలువను మోస్తూ సిలువ మార్గ కార్యక్రమాన్ని స్థానిక ఆర్ సి ఎం చర్చ్ నుండి నిర్వహించారు. కతోలిక విచారణ పరిధిలోని 16 సంఘముల విశ్వాసులు గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకొని వందలాది మందితో కూడి 20 అడుగుల సిలువ మ్రానును మోస్తూ భక్తి శ్రద్దలతో పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించారు. యేసుక్రీస్తు 2025 సంవత్సరాల కిందట కపాల అను కొండమీద భారమైన సిలువ మ్రానును మోసిన వైనాన్ని జ్ఞాప్తికి తెచ్చుకుంటూ 14 స్థలాల ఘట్టాలను ద్యానిస్తూ, సిలువ గీతాలను ఆలపిస్తూ ముందుకు సాగారు. 4 రోడ్ల జంక్షన్ బోసుబొమ్మ సెంటర్ లో ఫాదర్ అనీల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, యేసు సిలువ మరణం ద్వారా సర్వ మానవాళికి క్షమాపణ, త్యాగం, శత్రువులను ప్రేమించటం, ద్వేషాన్ని వీడి పుణ్యమార్గంలో నడువాలని ఇదే ఈనాటి గుడిఫ్రైడే దేవుని సందేశమని, ఇదే బాటలో అందరూ నడువాలని హితవు పలికారు. సిలువపై యేసు పలికిన 7 మాటలను వివరించారు. ఆపైన గుడివద్దకు చేరుకొని దివ్యపూజాబలి అనంతరం దీక్షపరులకు దీక్షా విరమణ చేయించారు. ఈ కార్యక్రమం లో అతిథి గురువు ఫా “.జోబిన్ మరియు , లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్, ఉపదేశకులు, సంఘపెద్దలు, సభతల్లులు, మదర్ తెరెస యూత్, దీక్షపరులు, 16 సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం వచ్చిన వందలాది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## జగ్గయ్యపేట రైతు బజార్లో ప్రకటించిన మరియు అమ్ముతున్న టమాటా ధరల వ్యత్యాసంపై వినియోగదారుల విస్మయం





తో లుత ప్రకటించింది 14, బోర్డు 16 రూపాయలు

జగ్గయ్యపేట ఏప్రియల్ 19 మనం న్యూస్ జగ్గయ్యపేట రైతు బజార్లో గత కొద్ది రోజులుగా బయట మార్కెట్లో కూరగాయలకు రైతు బజార్లో లభించే కూరగాయల ధరల వ్యత్యాసం పై పేటవాసులు విస్మయం వ్యక్తం చేస్తుంటే శనివారం ఉదయం రైతు బజార్ ధరలను ప్రకటించిన అనంతరం కొద్దిసేపటికి మరల బోర్డుపై టమాట ధరలను మార్చటం పట్ల వినియోగదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం రైతు బజార్ అధికారులు టమాటా ధరను 14 రూపాయలుగా నిర్ణయిస్తూ కూరగాయల ధరలనుపత్రికలకు సంబంధించినసమాచారాన్ని విడుదల చేశారు. కానీ రైతు బజారులో కొనుగోలుకు వెళ్లిన వినియోగదారులకు బోర్డులపై 16 రూపాయలు టమాటా ధర ఉండటంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తూ ఉదయం ప్రకటించిన ధర కాక మధ్యాహ్నానికి మారుస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. గత కొద్దిరోజులుగా రైతు బజారులో టమాటా ధరలతో పాటు ఇతర కూరగాయల ధరల్లో బయట మార్కెట్ తో పోలిస్తే వ్యత్యాసాలు ఉంటున్నాయని బయట మార్కెట్లో రైతుబజారు కంటే తక్కువ ధరకు కూరగాయలు దొరుకుతున్నాయి అంటూ పేటవాసులు బయట ఏర్పాటుచేసిన కూరగాయల మార్కెట్లలో కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతు బజారులో కొంతమేర అమ్మకాలు తగ్గాయ అనే మాట వినిపిస్తోంది. దీనికి తోడు ఒక ధర ప్రకటించి కొద్దిసేపటికి మరొక ధరను బోర్డులపై రాయడం ఏంటంటు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఎస్టేట్ ఆఫీసర్ వెంకటరమణ వివరణ కోరగా ఉదయంఉన్న సమాచారం మేరకు టమాటా ధరను 14 రూపాయలుగా ప్రకటించామని తరువాత 16 రూపాయలుగా నిర్ణయిస్తూ జిల్లా అధికారుల నుంచి సమాచారం వచ్చిందని ఆ మేరకు బోర్డులలో మార్పు చేసి అమ్మకాలు చేస్తున్నామని పత్రికలకు ఆ సమాచారం అందించలేకపోయామని వివరించారు. ఏది ఏమైనా ప్రజల సౌకర్యార్థం రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటుచేసిన రైతు బజారులో ధరల కన్నా బయట మార్కెట్లోనే కూరగాయలు ధరలు తక్కువగా దొరుకుతున్నాయని దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని పేట వా సులు కోరుతున్నారు. ఇదే కొనసాగితే రైతు బజారులో అమ్మకాలు సాగించే రైతులకు ఇబ్బంది కలుగుతుందేమో అనే సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో ఉచిత నేత్ర మరియు డెంటల్ జనరల్ వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న తొండపు దశరథ జనార్ధన్ ఎమ్మెల్యే రాజగోపాల్ నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట ఏప్రిల్ 19 మనం న్యూస్జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఉచిత నేత్ర మరియు దంత జనరల్ మెడిసిన్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ లు పాల్గొన్నారు.జయప్రద ఫౌండేషన్ చైర్మన్ శ్రీ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో శనివారం జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల/ పాఠశాల కళాశాల నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం మరియు డెంటల్, జనరల్ మెడిసిన్ ద్వారా నేత్ర పరీక్షలు, రక్త పరీక్షలు, 468 మంది బాలికలకు నిర్వహించి ఉచితంగా మందులు, దంత పరీక్షలు చేసి మౌత్ పేస్టులు అందజేయటం జరిగింది. కంటి లోపం ఉన్నవారికి కళ్ళజోళ్ళు అందించటం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమ సభలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ మాట్లాడుతూ పిల్లల లో ఉన్న పోషక లో పములు గుర్తించి వారికి తగిన మందులు డాక్టర్ల సూచన మేరకు కళ్ళజోళ్ళు మా ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపినారు. గురుకుల పాఠశాల 1984 లోనే అన్న నందమూరి తారకరామారావు ప్రారంభించారని, అప్పటినుండి నేటి వరకు మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు కూడా పాఠశాలలకు తగిన వసతులు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలు ఉన్నారని మంచి ర్యాంకులు సాధించాలంటే మంచి ఆరోగ్యం కూడా అవసరమని అందుకే ఇక్కడ బాలికలకు ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేశామని తెలిపినారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ జయప్రద ఫౌండేషన్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు చేయటం తొండపు దశరథ జనార్ధన ద్వారా పేద ప్రజలకు అందుతున్న ఉచిత వైద్యం ఎంతో అభినందనీయమని, గురుకుల పాఠశాల పిల్లలు మంచి ర్యాంకులు సాధించడం కూడా వారి క్రమశిక్షణ, పట్టుదలకు అభినందనలు తెలియజేసినారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుమాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను అభినందించారు. ప్రిన్సిపల్ కే లక్ష్మి సుజాత గగురుకుల పాఠశాల అభివృద్ధి పిల్లలకు వచ్చిన ర్యాంకులు 500 మార్కులు గాను 478 మార్కులు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదీప్తి విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. పౌండేషన్ ప్రతినిధి చాముండేశ్వరి మాట్లాడుతూ పౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు ,వెలమాటి చంద్రమౌళి , ముల్లంగి రామకృష్ణారెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి గద్దే రాజ్యలక్ష్మి, కాచవరం కెనాల్ చైర్మన కానూరు కిషోర్, యానాల గోపి, గింజిపల్లి రమేష్, అమ్మనబోయిన రాణి, నెట్టెం శివరాం, వైవి ఎస్ రెడ్డి, గురుకుల పాఠశాల సిబ్బంది మరియు జయప్రద ఫౌండేషన్ డాక్టర్లు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి ఉత్సవాలకు ముహూర్త పూజ





హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 19. మనం న్యూస్ హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మే నెల 17 నుండి 22వ తేదీ వరకు జరగనున్న 24 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించి శనివారం ప్రారంభ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ పితాని తారకేశ్వరరావు, చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్లు నెరుసు భూషణం,పావులూరి రామారావు,కొండేటి కనకదుర్గారావు, వీరమాచినేని సత్యప్రసాద్, మేడేపూడి రామమోహన్ రావు, సుంకర సుభాష్ చంద్రబోస్,వడ్డి వాసవీదేవి,వేగిరెడ్డి పాపారావు,మట్టా శ్రీనివాసరావు, తాడి రంగారావు,పాబోలు రత్నం అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు,

## గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్:స్థానిక గ్రామంలో రైతు బజారు ఎదురుగా ఏర్పాటు చేసిన గౌతు లచ్చన్న విగ్రహానికి 19వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆర్థిక సామాజిక హక్కుల కోసం పోరాడిన మహానేత సర్దార్ గౌతు లచ్చన్నని, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఉండాలని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రైస్తవ శాంతి ర్యాలీ

– “రన్ ఫర్ జీసస్” విజయవంతం









మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్:స్థానిక ఆధ్యాత్మిక శాంతి ర్యాలీ ని ప్రముఖ క్రైస్తవ ఛానల్ “ఆరాధన” ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి ఆల్ఫా సెంటర్, కొత్త మజీద్, గాల్స్ హైస్కూల్, టిడిపి ఆఫీస్ మీదుగా తిరిగి బస్టాండ్ కు ఈ “రన్ ఫర్ జీసస్” – క్రీస్తు కొరకు పరుగు” అనే కార్యక్రమం ఐక్యతతో ఇవాంజెలికల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్, ట్రెజరర్, సెక్రటరీ, మరియు ఫెలోషిప్ సీనియర్ సేవకులు, యేసు మరణ, పునరుత్థానములను ఉద్దేశించి శాంతి సువార్త ర్యాలీ “రన్ ఫర్ జీసస్ – క్రీస్తు కొరకు పరుగు” అనే ఈ క్రైస్తవ ర్యాలీ స్థానిక కో ఆర్డినేటర్స్ గా వి. సంగీతరావు, కె. మణి బాబు, టి. తిమోతి మరియు లోకల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీల సహకారంతో సంఘాల తో కలిసి ఈ ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ క్రైస్తవ ఛానల్ ఆరాధన కో ఆర్డినేటర్స్ గా వ్యవహరించిన వి. సంగీతరావు, కె. మణి బాబు, టి.తిమోతి లు ఈ ర్యాలీ కి సహకరించిన పోలీస్ సిబ్బందికి, ప్రతి దైవ సేవకులకు, సదరు క్రైస్తవ సంఘ పెద్దలకు, దేవుని పిల్లలందరికి, పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## పాలకొల్లు 18౦స్టైల్స్ వస్త్ర దుకాణంలో సందడి చేసిన బుల్లెట్ భాస్కర్



పాలకొల్లు, ఏప్రిల్ 19, మనం ప్రతినిధిజబర్దస్త్ కామెడీ ప్రోగ్రాం ఫేమ్ బుల్లెట్ భాస్కర్ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లోగల 18 ప్లస్ స్టైల్స్ వస్త్ర దుకాణంలో సందడి చేశారు. ఆ దుకాణంలో టీ షర్టు, ప్యాంట్లు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అత్తవారిల్లు నరసాపురం ప్రాంతమని అక్కడికి వెళుతూ ఇక్కడ బట్టలు తక్కువ ధరలకు లభించడంతో పాటు మంచి లేటెస్ట్ మోడల్స్ ఉండడంతో ఇక్కడికి వస్తుంటానని తెలిపారు. ఇక్కడ కొనుగోలు చేసిన బట్ట లు ధరించి షో కి వెళ్లిన నప్పుడల్లా ఎక్కడ కొన్నావు చాలా బాగున్నాయి అని తోటి జబర్దస్త్ స్నేహితులు అడుగుతుంటారని అని చెప్పారు. ఈ సందర్భంగా పలువురి అభిమానులకి ఆటోగ్రాఫ్ల పై సంతకాలు చేశారు.

## అంతా మురుగునీటి మయం కంపు అధ్వానం



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్:స్థానిక పాత మసీదు వీది నందు గల 6వ వార్డు లో నివశిస్తున్న జనావాసాల మధ్య పంచాయితీ సిమెంట్ రహదారి పై మురుగునీరు గత 15రోజుల నుండి నిలువ ఉండి చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాత మసీదు ఎగువ ఉన్న చాల బజార్ల మురుగు నీరు దిగువకు పోకుండా క్రింద ప్లాట్ల వాళ్ళు అడ్డుకట్ట వేయడం వలల దోమలు, విష పురుగులు ఇబ్బడి ముబ్బడి గా పెరిగి కుటుంబాలలో అందరికి టైఫాయిడ్, మలేరియ, డెంగ్యూ మరియు అనే రకాల విష జ్వరాలు వచ్చి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణా నీటి సరఫరా కుళాయిలు కూడా అందులోనే ఉండటం వలన త్రాగునీరు కలుషితం అవుతుంది. డయేరియా వచ్చే ప్రమాదాలు కలవు. మురుగు కంపు తో శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. పందులు కూడా ఇష్టారాజ్యంగా తిరుగుతూ ఉండటం వలన అనారోగ్యకర వాతావరణం నెలకొంది. మురుగునీటిలో రావడం పోవడం చేయడం వలన చర్మరోగాలు, అలెర్జీలు వస్తున్నాయి. ద్విచక్ర వాహనాలతో రాకపోకలు సాగించే క్రమంలో ఈ మురుగునీరు బండ్లలోకి చేరి మొరాయిస్తున్నాయి. చాలా రోజుల నుండి మురుగునీరు నిలువ ఉండటం తో పాచి పట్టి బండ్లు జారిపడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదలు, విషజ్వరాలతో వేలాది రూపాయలు వెచ్చించి రావడంతో ఆర్థిక ఇబ్బందులు పడటం జరుగుతుంది. మైలవరం లోని 30శాతం పైగా మురుగునీరు పాతమసీదు మీదుగా దిగువకు వెళుతుంది. సరైన డ్రైనేజి సౌకర్యం లేకపోవడంతో రహదారిమీద నిలువ ఉంటుంది. మురుగు నీరు దిగువకు వెళ్లకుండా ఆగిపోవడంతో రోజు వారి ఇళ్లలో వాడే మురుగు నీరు ఎటు వెళ్లడం లేదు. పల్లపు ఇళ్లలోకి కూడా మురుగు నీరు చొచ్చుకు పోతుంది. వేసవిలోనే ఇలా ఉంటే పరిస్థితి ఎలా ఉందో పంచాయితీ వారు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకోగలరు. త్వరగా శాశ్విత పరిష్కారంచేయకపోతే చాలా ప్రమాదాలు, ఇబ్బందులు ఎదురవుతాయని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు.

## పూర్తికానితాటిపర్తిరోడ్డునిర్మాణపనులు,



గొల్లప్రోలు 19 మనం న్యూస్. రాష్ట్రలో కూటమిప్రభుత్వంప్రజాసంక్షేమంఅభివృద్ధి లక్యంగా ముందుకు సాగుతుంటే పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి నుంచి గొల్లప్రోలు రాకపోకలు సాగించేపూ0త మార్గం నిర్మాణం పనులు దిశగా ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు దీనిలోభాగంగాఅసంపూర్ణంగామిగిలిపో యిన తాటిపర్తిగొల్లప్రోలుపు0తరోడ్డు మార్గం పనులు నిలిచిపోవడంతో ప్రయాణికులువివిధఇబ్బందులకుగురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు అసంపూర్ణంగా మిగిలిపోయిన రోడ్ నిర్మాణ పనుల్లో భాగంగా ఈ మార్గంలో ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారు లు బెంబేలెక్కిపోతున్నారు రాళ్లు రప్పలతో కూడిన ఈ రోడ్డు మార్గం ప్రయాణికులనుఅసౌకర్యానికిగురి చేస్తుం దని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు తాటిపర్తి గొల్లప్రోలు పూ0తమార్గం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని తాటిపర్తి చిన్న జగ్గంపేట వన్నెపూడి గొల్లప్రోలు గ్రామాల ప్రజలు కాంట్రాక్టర్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు అలాగే మండలంలో ఏపీ మల్లవరం అలాంటి అసంపూర్ణ నిర్మాణంపనులను పూర్తిచేయాలనిప్రజలుడిమాండ్ చేస్తు న్నారు..

## గొల్లప్రోలుశుద్ధ గడ్డ బ్రిడ్జి,నిర్మాణంలో నాసిరకంమెటీరియల్ ,





గొల్లప్రోలుఏప్రిల్ 19మనంన్యూస్. గొల్లప్రోలు నగర పంచాయతీ జగనన్న కాలనీ వాసులకు తరచూవరద ముప్పునకు రాకపోకలకు అంతరాయంతో పాటు చుట్టుపక్కల పరిసరాలలో వరద నీరు చేరడంతో జగనన్న కాలనీప్రజలకు5 సంవత్సరాల నుండి ఇక్కట్లుతప్పడంలేదని కాలనీవాసులు పిఠాపురం శాసనసభ్యుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం వద్దా ప్రజల గోడు వెళ్ళబుచ్చారు దీనిపై ఎన్డీఏ ప్రభుత్వం జగనన్న కాలనీ బిర్జి నిర్మాణానికి ప్రభుత్వ నుండి4 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేసి కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణం పనులు.తోరత గతిన పూర్తిచేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశించినట్లుగా ప్రాథమిక సమాచారం వివరాల్లోకి వెళితే కాంట్రాక్టర్ గొల్లప్రోలుశుద్ధ గడ్డ నిర్మాణంలో నాసిరకం స్టీల్ మిగిలినమెటీరియల్ వినియోగిస్తు న్నాడని జగనన్న కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు,ఇక్కడ 4 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులుకాంట్రాక్టర్ నిర్వహిస్తుంటే నిరంతరం పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు సిబ్బంది కానరావడం లేదని జగనన్న కాలనీ ప్రజలు అధికారులపై విమర్శ సహస్రాలు ఎక్కు పెడుతున్నారు ఇది అదునుగా ఎంచుకున్న కాంట్రాక్టర్ తన మాయని నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వ సొమ్మును అడ్డగోలుగా మింగేసే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు గొల్లప్రోలు ప్రజలు ఆరోపిస్తున్నారు ఇదేమిటి అని స్థానికులు ప్రశ్నిస్తే ఎవరికీ సంజయ్ సి చెప్పేపనిలేదనికాంట్రాక్టర్ కాలనీవాసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుదీనిపైజిల్లా ఉన్నతాధికారులు క్వాలిటీ అధికారులు లోపాపూరితమైన బ్రిడ్జి నిర్మాణాలను గుర్తించి నాణ్యమైన మెటీరియల్తో గొల్లప్రోలు జగనన్న కాలనీ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టి నిరంతరం బ్రిడ్జి నిర్మాణంలో అధికారులు పర్యవేక్షణ ఎంతైనా అవసరం ఉందని కాలనీ ప్రజలు కాకినాడ జిల్లా ఉన్నతాధికారులను కోరారు,మార్చి నెలఆగరకు నిర్మాణం పూర్తి చేయాల్సినకాంట్రాక్టర్ ఉద్దేశ పూర్వకంగా నిర్మాణ పనులను జాప్యం చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు అసలే వచ్చేది వర్షాకాలం ఏ టైములో ఎప్పుడు వరదలు వస్తాయో తెలియని స్థితిలో కాలనీవాసులు బిక్కుబిక్కుమని జీవిస్తున్నామన్నారు అధికారులు కాంట్రాక్టర్ కొమ్ముక్కై జగనన్న కాలనీ బిర్జి నిర్మాణంలో నాసిరకం మెటీరియల్ టాటా విశాఖ కంపెనీ స్టీల్ కు బదులుగా కాకినాడ లోకల్ ఇండస్ట్రీలో తయారవు స్టీల్ ని బ్రిడ్జి నిర్మాణానికి కాంట్రాక్టర్ వినియోగిస్తున్నాడని కాలనీ ప్రజలు గట్టిగా ఆరోపిస్తున్నారు....

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి కార్యక్రమం



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్:స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూతనంగా మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన పోనకళ్ళ నవ్యశ్రీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత నేత సర్దార్ గౌతు లచ్చన్న అని ఆయన అంకితభావం, దేశానికి చేసిన నిస్వార్థ సేవ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతులచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరిస్తూ ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గౌడ సంఘ నాయకులు పేరం శివ నాగేశ్వరరావు, జనసేనపార్టీ మైలవరం మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు, టౌన్ ఉపాధ్యక్షులు జీ.వి.రవితేజ, జనసేనపార్టీ నాయకులు పాండు, ఉయ్యూరు నాగరాజు, సాయి, బడేమియా, కరీముల్లా, మీర్జా, టిడిపి నాయకులు కొండూరు నవీన్, బిజెపి నాయకులు వెంకటేశ్వరరావు, మారాజు కృష్ణమోహన్, ఉప్పు రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం “స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా” కార్యక్రమం జరుగుతుంది, అందులో భాగంగా స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వారి ఆధ్వర్యంలో “స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా” కార్యక్రమంలో ఈ వేస్ట్ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ నిత్యజీవితంలో ఇతర అన్ని వ్యర్ధాల కంటే ఎలక్ట్రానిక్ వ్యర్థాలే ఇప్పుడు ప్రపంచంలో వేగంగా పెరుగుతున్న వ్యర్థ ప్రవాహం గా మారిపోయాయి. ఇటీవల పేరుకుపోతున్న ఇ – వ్యర్థాలలో ఎక్కువ శాతం కంప్యూటర్లు, సెల్ఫోన్లే ఉంటున్నాయి. తక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేసే పరిశ్రమలను సృష్టించాల్సిన అవసరం ఉందంటూ నిపుణులు మొత్తుకుంటున్నారు. యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి పరిశుభ్రతే మూలకారణమని, ప్లాస్టిక్ రహిత జీవన విధానంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, స్వచ్ఛ్ ఆంధ్రలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని తెలిపారు. పర్యావరణహితమే ప్రధాన లక్ష్యంగా ఈ వేస్ట్ నుండి సమాజానికి విముక్తి కల్పిద్దామన్నారు. కళాశాల లో వివిధ విభాగాల నుండి ఎలక్ట్రానిక్ వేస్ట్ ని సేకరించి జె.యన్.టి.యు.కే, కాకినాడకు పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.అప్పారావు ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శివహరి ప్రసాద్, ఉమా మహేశ్వర రెడ్డి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పనుల్లో పార, గుణపం పట్టిన మంత్రి రామానాయుడు.









- పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్త చెదారం, వ్యర్థ పదార్థాలను తొలగించిన పనుల్లో మంత్రి
- చంద్రబాబు పిలుపుతో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.

పాలకొల్లు, ఏప్రిల్ 19,మనం ప్రతినిధి :పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్వయంగా పారిశుధ్య పనులు చేపట్టారు. పారిశుధ్య కార్మికులతో మమేకమై పనిచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం ఆయన పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ పరిధిలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమీప తాగు, సాగు నీరు అందించే పంట కాలువ పొడవునా పేరుకుపోయిన చెత్త చెదారం, వ్యర్థ పదార్థాల గుట్టలను పారా, గుణపం పట్టి తొలగించే పనులు చేశారు. కార్మికులతో కలిసి ట్రాక్టర్లో ఎగుమతి చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా శరీరమంతా చెమటలు కారుతున్న మంత్రి రామానాయుడు పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. అక్కడ ఉన్న చిన్నారులతోనే కొద్దిసేపు గడిపి స్వయంగా బిస్కెట్లను తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశుభ్రత కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, అధికారులు లతో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుని అందుకొని ప్రతి నెల మూడో శనివారం జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా మెలగాలంటే మన శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రత గా ఉండాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో మురికి ఆంధ్ర ప్రదేశ్ గా మారడంతోపాటు 80 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారన్నారు. ఆనాడు పట్టణ ప్రజలపై చెత్త పై పన్ను వేసినందునే జగన్కు చరమ గీతం పాడారని, నేడు ఆ చెత్తపై పనులు కుటమి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెత్త ద్వారా సంపదను సృష్టించేలా స్వచ్ఛ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కోసం కృషి ,పట్టుదలతో స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి,విజయ సారధి, డి ఈ రాజ్కుమార్,ఇతర అధికారులు, ఉద్యోగులు నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, ధనాని సూర్య ప్రకాష్, బిరుదు కోట సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగస్వాములమవుదాం

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




జగ్గయ్యపేట ఏప్రిల్ 19 మనం న్యూస్ ప్రతి ఒక్కరం స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర లో భాగస్వాములం అవుతామని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పిలుపు ఇచ్చారు.పురపాలక సంఘ పరిధిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారంఉదయం పురపాలక సంఘ కార్యాలయము నుండి భారీ ర్యాలీ ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమమును శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర లు పాల్గొనిజెండా ఊపి ర్యాలీని లాంచనంగా ప్రారంభించినారు. అనంతరం యన్.టి.ఆర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఉదయం నుండి అన్ని వార్డు సచివాలయముల పరిధిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించి, అనంతరం ఉదయం ర్యాలీ నిర్వహించుట జరిగినది. పట్టణ ప్రజలకు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము గురించి తెలియజేసి ఇండ్లలో వాడకంలో లేని ఎలక్ట్రానిక్ వస్తువులను తొలగించి ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకై కృషి చేయుట, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన కలుగు ప్రయోజనాలపై అవగాహన కల్పించడమైనది. ఈ వేస్ట్ కు సంబంధించిన పోస్టర్లు కరపత్రాల ద్వారా అందరికీ అవగాహన కల్పించడమైనది. ఈ వేస్ట్ వల్ల ఆరోగ్యం మరియు పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ఈ వేస్ట్ కు సంబంధించిన ప్రతి సచివాలయంలో అవగాహన ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ కౌన్సిల్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా కీర్తిలాల్స్ లో ప్రత్యేక ఆఫర్లు



గాంధీనగర్ ఏప్రిల్ 19 మనం న్యూస్:- భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుండి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు వజ్రాభరణాలపై క్యారెట్ కు రూ.20,000 తగ్గింపు పొందవచ్చు అన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు తాము రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, మరియు వినియోగదారులకు అందించాలన్నదే కీర్తిలాల్స్ కట్టుబాటు, ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగలగడం మాకు గర్వకారణంగా ఉందన్నారు.ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉందన్నారు. దీని ద్వారా వినియోగదారులు విలువైన బంగారు, వజ్రాల ఆభరణాల్లో పెట్టుబడి పెట్టుతూ అక్షయ తృతీయ పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అవకాశం పొందుతున్నారని చెప్పారు.

## ఈ -వ్యర్థాల అనర్థాలు.. పర్యావరణ రక్షణకు ఆవరోదాలు..








- ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం..
- ఈ- వేస్ట్ సేకరణను ఉద్యమంగా చేపడదాం..కాలుష్యాన్ని నివారిద్దాం..
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ,
- ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్.

విజయవాడ ఏప్రిల్ 19 మనం ప్రతినిధి ఈ- వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం చూపనున్న ఈ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ – వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, విఎంసి కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్గా చేపట్టిన్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఎసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాలిలో కలవడం వలన తీవ్ర కాలుష్యమౌతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కాన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల వంటి అనేక వ్యాధులతో పాటు తల్లి పాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారి తీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే రసాయన పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఈ – వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ- వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాధి రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతుందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ ఆంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వామ్యులవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పోరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి గాంధీ, నారా చంద్రబాబు కాలనీ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

మనం

ఆదివారం 20 - 04 - 2025

# చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్: స్థానిక మండలం వెల్వడం లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987 - 1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతి వరకు చదువుకొన్న పూర్వపు విద్యార్దుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకొని సుమారు 1200 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్ధి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. తోట అచ్చమ్మ జ్ఞాపకార్ధం వారి కుమారుడు తోట తిరుపతి రావు సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి, తోట తిరుపతి రావు విచ్చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్న పుల్లా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. తిరుపతి రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా మెచ్చతగినదని కొనియాడారు. పాపులమ్మ హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలనీ కోరారు. పాపులమ్మ హై స్కూల్ నందు చదువుకున్న విద్యార్థులు అందరు కలసి ముందు ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని, పూర్వపు విద్యార్ధి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్ధిక సహకారం అందించిన తోట తిరుపతి రావుని గూడూరు నాగి రెడ్డి అభినందించారు. సంఘం తరుపున ఆనం వెంకటేశ్వర రావు, తాళ్లూరి మురళి, వేముల సూరయ్య తదితరులు హాజరైనారు.

## .జి వి ఎస్ వి ఆర్ యం

## మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో స్వర్ణంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం



పాలకొల్లు, ఏప్రిల్ 19,మనం ప్రతినిధి : పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు కేంద్ర .రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అనుసరించి జల పక్వాడ కార్యక్రమలు 16/04/2025 నుండి 23/04/2025 వరకు జరుగును. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీప్రసాద్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి , పరిశుభ్రమైన నీరు. చేతులు కడుక్కోవడం. పరిశుభ్రత మొదలైన విషయాలు విద్యార్థులకు వివరించి. ప్రపంచంలో ఏ దేశమైనా సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే మీరు ఎంత అవసరమని. అటువంటి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాలని . మానవ జీవనానికి , జీవనోపాధికి మీరు అవసరం. నీరు లేనిదే మానవ అభివృద్ధి అసాధ్యమైన చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా పాఠశాల పరిసరాలను. ఆవరణం మొక్కల పెంపకం. మొక్కలు నీరు పోయుట. మొదలైన అంశాలు విద్యార్థులు ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో చేసాము.. ఈ కార్యక్రమంలో పి యం సి చైర్మన్ కరణం పాపారావు. ఉపాధ్యాయులు చంద్రకళ. శశికళ. భవాని దుర్గ పాల్గొన్నారు.

## స్వచ్ఛంద్ర సేవా యజ్ఞం లో. కాకులపాడు ముందంజ




హనుమాన్ జంక్షన్ :స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 19 మనం న్యూస్ శనివారం బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో మండల నాయకులు జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, పార్టీ కన్వీనర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, అందరు పాలుపంచుకోవటం జరిగింది మండల నాయకులు ఉపాధి హామీ కూలీలకు దిశ నిర్దేశం చేసారు కొందరు కూలీలు వారి సమస్యలు గురించి అనగా పనికి వేతనం 2 నెలల నుండి కూలి ఇవ్వటం లేదు చాలా ఇబ్బందిగా ఉంది పనులు లేవు చేసిన పనికి డబ్బులు పడటం లేదు అని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి అందరు నాయకులు వారికి ప్రస్తుత పరిస్థితులు గురించి వివరించటం జరిగింది.

## జె ఈ ఈ మెయిన్స్ లో
# ఆకాష్ విద్యార్థుల ప్రతిభ.

**99.94 పర్సంటైల్ తో వంశీ కృష్ణా రెడ్డి అగ్రస్థానం.**





గాంధీనగర్ ఏప్రిల్ 19 మనం న్యూస్జె ఈ ఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో ఆకాష్ విజయవాడ బ్రాంచ్ విద్యార్థులు 99శాతం కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్ వి ఎస్ నరేష్ తెలిపారు. బెంజ్ సర్కిల్ వద్ద గల ఆకాష్ సంస్థ నందు జె ఈ ఈ మెయిన్స్ లో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరానికి చెందిన సానేపల్లి వంశీ కృష్ణా రెడ్డి 99.94 శాతం సాధించి ప్రతిభ కనపరిచాడని అన్నారు. ఒక్క విజయవాడ బ్రాంచ్ నుండి మరో ఐదుగురు విద్యార్థులు 99శాతం కంటే ఎక్కువ సాధించారని అన్నారు. ఆకాష్ అందిస్తున్న కోర్సు, కరికులం వలన ప్రతి ఏటా జె ఈ ఈ మెయిన్స్ లో అద్భుత ప్రతిభ కనపరిచారని అన్నారు. మధుసూదన రెడ్డి యేరువ , ఉజ్వల్ బాపన్న దొర, నిదేశ్ ఏమినేని, నితీశ్ రామ్ సుంకర, బొత్స గౌతమ్ లు 99 శాతం పర్సంటైల్ సాధించారని తెలిపారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రవేశ పరీక్ష లలో ఒకటిగా గుర్తింపు పొందిన ఐఐ టీ - జె ఈ ఈ లో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నమని ఇందులో భాగంగానే తమ సంస్థ అత్యధిక మంది విద్యార్థులకు ఐఐటీ లో సీటు సాధించే విధంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ అకడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా, స్టేట్ హెడ్ ఆర్. వి. నారాయణ మూర్తి, బ్రాంచ్ హెడ్ మహేంద్ర విద్యార్థులను అభినందించారు.

## శ్రీ గోవిందమాల
## భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



గాంధీనగర్ ఏప్రిల్ 19 మనం న్యూస్):శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత సానికొమ్ము ప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్,సముద్రాల వినయ్ కుమార్, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు

**ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ కి ప్రజలు సహకరించించాలి.**

**వానపల్లి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు.**





కొత్తపేట ఏప్రిల్ 19 మనం న్యూస్. ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్న ప్రతి నెల మూడవ శనివారం థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు.అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత ఎమ్మెల్యే సత్యానందరావు చేయించడం జరిగింది.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల వద్ద నుంచి ఈ వెస్టేజ్ ను పంచాయితీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే సత్యానందరావు సేకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



కాట్రేనికోన ఏప్రిల్ 19 మనం న్యూస్ కాట్రేనికోన మండలం పల్లంకురు గ్రామంలో మూడు కోట్ల 83 లక్షలు రూపాయలు తో నూతన 33/11 కె వి సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్ శనివారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా ఈ తీర ప్రాంత వాసులకు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అవకాశం లభిస్తుందని అంతే కాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్తు లభించనుందని ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని హామీఇచ్చారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా నాణ్యమైన విద్యుత్తు అందించాలని దృఢ సంకల్పంతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి శాసనసభ్యులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంతంలోనే సబ్ స్టేషన్ నిర్మాణం అయ్యేలాగా చర్యలు తీసుకున్నారు. అమలాపురం ఎం పి హరీష్ మాధుర్ మాట్లాడుతూ చాలా తక్కువ సమయంలో సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ ప్లేట్స్ ఏర్పాటు ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గే అవకాశం ఉందని, ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నందున ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, ఎంపీడీఓ ఎస్ వి చలం, మాజీ జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరావు, స్థానిక సర్పంచ్ నాతి అలివేణి, నడింపల్లి సుబ్బరాజు, దాట్ల పృథ్వి, దాట్ల పవన్, వెంట్రు సుధీర్, ఇసుకపట్ల వెంకటేశ్వర రావు,ఆకాశం శ్రీను, మంతెన విజయ రామరాజు, తానింకి శ్రీను, పి ఎస్ ఎన్ రాజు, ఎస్ వి ఎస్ రవి వర్మ , దండుప్రోలు సత్యం, సంగాని వెంకటేశ్వర్లు, బండారు యేసు, వీరబాబు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్
# ను కలసిన దుర్గాపురం నిర్వాసితులు

**మాజీ ఎమ్మెల్యే తమ నివాసాలను తొలగించాలని చూస్తున్నారని ఫిర్యాదు**



జగ్గయ్యపేట ఏప్రియ19 మనం న్యూస్ దశాబ్దాల కాలంగా దుర్గాపురంలో నివాసం ఉంటున్న తమను ఆ భూమి తనదని ఖాళీ చేయించారటానికి మాజీ ఎమ్మెల్యే ఉదయభాను ప్రయత్నిస్తున్నారంటూ దుర్గాపురం వాసులు ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ ను కలిసి వినతిపత్రం అందించారు.బిజగ్గయ్యపేట పట్టణంలోని దుర్గాపురం ప్రాంతంలో నివాసం ఉంటున్న తాము సుమారు 24 కుటుంబాలు, గత 40 సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తూ వస్తున్నా మనీగతంలో రెవిన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికేట్ లు కూడా మంజూరు చేయడం జరిగింది. అన్నారు. మాజీ శాసనసభ్యులు తమనుభయపెట్టి, అక్రమంగా మా ఇళ్లను ఖాళీ చేయించాలనే కుట్ర చేస్తున్నారు అని తెలిపారు.బిఈ చర్యల వల్ల మా జీవితం ప్రమాదంలో పడుతుంది. అందుకే మేము జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తూ, ఈ అంశాన్ని అత్యవసరంగా పరిశీలించాలని కోరుతున్నాం. అలాగే, నిజానిజాలను బయటకు తీసేలా జిల్లా సర్వేయర్ మరియు ఆర్డీవో లను నియమించి పారదర్శకంగా సర్వే చేయాలని కోరుతున్నా మనీ తెలిపారు.మాజీ ఎమ్మెల్యే అయినందున స్థానిక అధికారులపై ఆయన ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. మా ఇళ్లను పూర్తిగా కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపైన జిల్లా కలెక్టర్ వారికి, ఆర్డీవో స్థాయి అధికారులు జిల్లా సర్వేయర్ ని వేసి సర్వే చేయించి మాకు న్యాయం చేయాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి వినతి పత్రం అందించారు. ఇది తేలని పక్షంలో మేమందరం ఆందోళన చేపడుతామని అన్నారు.బిబిదీనిపై స్పందించిన శాసనసభ్యులుశ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

## ఈ వి ఎం ల గోదాము పరిశీలన



అమలాపురం ఏప్రిల్ 19:మనం ప్రతినిధి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం) గోదాముకు పటిష్ట భద్రత చేయాలని పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి తెలిపారు. శనివారం స్థానిక ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తులో భద్రపరిచిన ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాముకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు సీల్లు తాళాలు నెలవారీ సాధారణ తనిఖీ లో భాగంగా ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరిక రాలు తదితరాలను పరిశీలించడం జరిగింద న్నారు. పోలీసు సిబ్బంది 24%శ%7 అప్రమత్తంగా ఉండాలని ఆమె ఆదేశిం చారు. అనంతరం పర్య వేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గ దర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటి కప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు వెల్ల డించారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డి ఆర్వో వెంట ఉప తాసిల్దార్లు శివరాజ్ గణపతి కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



యు. కొత్తపల్లి ఏప్రిల్ 19(మనం న్యూస్) నాగులపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాలుగో రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు శనివారం సైకిల్ షాప్ వర్కర్స్ నాయకులు చింతపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఉచిత మజ్జిగ పంపిణీకి నాలుగు రోజులు సుమారు 2000 మందికి మజ్జిగ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి పలువురు దాతలు ముందుకు వస్తే వేసవికాలం పూర్తయ్యే వరకు మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని నడుపుతామని సిపిఎం నాయకులు తెలిపారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, గుర్రాల వెంకటసుబ్బరెడ్డి, సిహెచ్ నారాయణరెడ్డి, కండేపల్లి సుబ్రమణ్యం, మినరల్ వాటర్ అధినేత బిల్లకుర్తి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖులు ఆకునూరి వెంకటేశ్వర్లు
## మృతికి సంతాపం తెలిపిన సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 19 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణంలోని కాకాని నగర్ కు చెందిన ప్రముఖులు ఆకునూరి వెంకటేశ్వర్లు (చిట్టి బాబు) మృతి పట్ల ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి సామినేని ఉదయభాను నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ , కౌన్సిల్ సభ్యులు కొలగాని రాము , ప్రముఖులు కటారి హరిబాబు తదితర జనసేననేతలు ప్రముఖులుపాల్గొన్నారు.

# ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా "శ్రీరామ్"



కాట్రేనికోన ఏప్రిల్ 19 మనం న్యూస్ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకంలో ఎస్సీ కులస్తులకు అధిక రోజులు పని కల్పించడంపై అవార్డు దక్కించుకున్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా చేయ్యేరు ఫీల్డ్ అసిస్టెంట్ గుత్తుల శ్రీరామ్ కు జిల్లా డ్వామా పిడి మధుసూదన్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు శ్రీరామ్ అవార్డు అందుకోవడం పట్ల మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు,గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్,మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు,ఏపిఓ చంద్ర మోహన్,ఎంపిడిఓ ఎస్ వెంకట చలం,ఎంపిటిసి సభ్యులు గుత్తుల మహాలక్ష్మి,సెక్రటరి విత్తనాల వెంకట రమణ,గ్రామ కమిటీ అధ్యక్షుడు గిడ్డి చంటి,గ్రామస్తులు,కూలీలు అభినందించారు

## గెద్దనపల్లి పంచాయతీ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



కాట్రేనికోన ఏప్రిల్ 19 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం అమలు జరుప తలపెట్టిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమం ను కాట్రేనికోన ఎంపీడీఓ ఎస్ వెంకట చలం సూచనలు ప్రకారం గెద్దన పల్లి పంచాయతీ పరిధిలో ని చింతల మెరక గ్రామం లో సర్పంచ్ దంతులూరి సీతా రామ కృష్ణం రాజు అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి ఎం టి వి వర్మ తెలిపారు. కార్యక్రమం లో భాగంగా ముందుగా పంచాయతీ కార్యాలయం ను శుభ్రం చేశారు. అనంతరం గ్రామ స్థాయిలో ప్రజలకు పరిశుభ్రత కోసం అవగాహనా కొరకు ర్యాలీ నిర్వహించారు . చెత్త వేయకు -గ్రామాలను కలుషితం చేయకు అంటూ నినాదాలు చేస్తూ అవగాహనా కల్పించారు . గ్రామాలు పరిశుభ్రం గా ఉండటం ద్వారా వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. స్వచ్ఛంద్రా ప్రతీజ్ఞ చేయించారు ఈ కార్యక్రమం లో ఈ ఓ పి ఆర్ డి మమత, సర్పంచ్ దంతు లూరి సీతా రామ కృష్ణం రాజు,నీటి సంఘం అధ్యక్షులు పిన్నమరాజు రంగ రాజు,మాజీ ఎంపీటీసీ కముజు లక్ష్మి రమణ రావు, మాజీ సర్పంచ్ గిడ్డి వెంకట రమణ నాగ రాజు సంసాని మోహన్ కృష్ణ, కోరుమిల్లి శ్రీనివాస్, పి వెంకట సూర్య నారాయణ, వార్డ్ మెంబెర్ అలివేలు మంగ,గోడి వెంకట్రావు, ,అంగన్వాడీ కార్యకర్తలు,యానిమేటర్స్,సచివాలయం సిబ్బంది, మహిళలు, గ్రీన్ అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు

## ఐ ఎన్ టి ఎస్ ఓ లో ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య విజయభేరి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19 మనం న్యూస్ ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఐ ఎన్ టి ఎస్ ఓ) లెవెల్ టు పరీక్షల లో శ్రీ చైతన్య విద్యార్థులకు అత్యుత్తమ బహుమతులు గెలుపొందారు, ఈ సందర్భంగా శనివారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ,టి ఆరాధ్య (మూడవ తరగతి) ,పి ఉజ్వల రాజు (ఎనిమిదవ తరగతి) కి ట్యాబులు బహుమతిగా అందజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతో ప్రమాణాలు విలువలు పెరగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు